సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రామారావు

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 30: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఈవో రామారావు అన్నారు. మంగళవారం జమాండ్లపల్లి ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ పాఠశాలల హెచ్ఎంలు, సైన్స్, గణితం, ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా బోధించాలన్నారు. చదువవులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలన్నారు. అనంతరం ఎస్ఏ ఫలితాలపై ఉపాధ్యాయులతో సమీక్షించారు. హెచ్ఎంలు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సైదులు, శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డలకు దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆగస్టు 3వరకు డీఈవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేలా పాలన

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, జూలై 30: ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధి చేకూర్చుతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రెండో విడుత రైతు రుణమాఫీని మంత్రులతో కలిసి వర్చువల్ ద్వారా సీఎం ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ సభలో రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చిందని, ఆ మేరకు రుణమాఫీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. నేరుగా రైతు ఖాతాలో డబ్బులు జమ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, మండలాల ఏవోలు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

బ్లూ కోల్ట్ సిబ్బంది సూపర్‌మన్లుగా పని చేయాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 30: బ్లూకోల్ట్స్, పెట్రోకార్స్ సిబ్బంది సూపర్‌మన్లుగా పని చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో 100 డయల్ పెట్రోకార్స్ పనితీరు పరిశీలించారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో 100, 112 ద్వారా వచ్చిన కాల్స్‌కు బ్లూకోల్ట్స్‌సిబ్బంది వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకోవాలని, అప్పుడే పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్స్ నిరంతరం గస్తీ పెంచాలని, ఎవరైనా మొబైల్ ఫోన్ పెగొట్టుకుంటే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌ను బ్లాక్ చేసి సమాచారం అందించాలని, ఆన్‌లైన్‌లో అపరిచితులకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు.

25 క్వింటాళ్ల నల్లబెల్లం, క్వింటా పటిక పట్టివేత

వివరాలు వెల్లడిస్తున్న సీఐ ఉపేందర్‌రావు

డోర్నకల్, జూలై 30: అక్రమంగా డంపింగ్ చేసిన నల్లబెల్లం, పటికను డోర్నకల్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. సీఐ ఉపేందర్‌రావు కథనం ప్రకారం.. మోదుగుగడ్డ తండాకు చెందిన గుగులోత్ నరేశ్, కాంపల్లి సాయి (కొత్తూరు (సీ)), కొత్తతండాకు చెందిన ఆటో డ్రైవర్ నునావత్ బిక్కు అందనాలపాడు శివారులో చెరువు కట్ట వద్ద నల్లబెల్లం, పటిక బస్తాలు డంపింగ్ చేస్తున్నారు. ఎస్సై సంతోశ్‌రావు పెట్రోలింగ్ చేస్తుండగా చూసి పారిపోతుండగా, ఆటో డ్రైవర్ బిక్కును పట్టుకుని విచారించారు. 25 క్వింటాళ్ల నల్లబెల్లం (50 బస్తాలు నల్లబెల్లం), క్వింటా పటిక (2 బస్తాలు పటిక), ఆటోను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గుగులోత్ నరేశ్, కాంపల్లి సాయి, నునావత్ బిక్కుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఏఎస్సై కోటేశ్వరరావు, కానిస్టేబుల్ సైదులు, శివ, పాషా, రవి ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

దంతాలపల్లి, జూలై 30: మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని అడిషనల్ డీఆర్డీఏ జయశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం స్వయంకృషి మండల అధ్యక్షురాలు అంకం లావణ్య అధ్యక్షతన నిర్వహించిన 8వ మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాలకు అందిస్తున్న బ్యాంకు లింకేజీ రుణాలు, శ్రీనిధి, సీఐఎఫ్, సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐబీ డీపీఎం శ్రీనివాస్, శ్రీనిధి ఆర్ఎం మధుసూదన్, ఏపీఎం దివాకర్‌రాయి. వెంకన్న, రమణమ్మ, వెంకన్న, సౌజన్య, చిల్ల నిరంజన్, రమ, మంజుల, రమ, శ్రీదువి, పద్మ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

మరిపెడ, జూలై 30: జిల్లా కేంద్రం నుంచి మరిపెడ మండలం గుండెపుడి మీదుగా సూర్యాపేటకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం నాయకులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్ మంగళవారం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. గతంలో ఇదే రూట్‌లో ఉన్న బస్సు ట్రిప్పులను అధికారులు నిలిపివేశారని, దీంతో విద్యార్థులు, వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆర్టీసీ అధికారులు వెంటనే బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు.

జీపీ కార్మికుల అరెస్టు

కేసముద్రం, జూలై 30: తమకు వేతనాలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న జీపీ కార్మికులను మంగళవారం ఉదయం పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచికత్తుపై మధ్యాహ్నం విడుదల చేసినట్లు ఎస్సై మురళీధర్ తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు వెళ్లకుండా అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు.

3న డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా

తొర్రూరు, జూలై 30: ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్‌ను నిరసిస్తూ ఆగస్టు 3న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నామని, విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కొండ నాగమల్లయ్య, ఎండీ రషీద్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా అక్రమ డిప్యూటేషన్‌తో డీఈవో కార్యాలయంలో పని చేస్తున్నారని, ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతుల్లో సైతం అక్రమాలకు పాల్పడిన డీఈవోకు వ్యతిరేకంగా ధర్నా చేపడుతామని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పీహెచ్‌సీ వైద్యుల సేవలు అభినందనీయం

డోర్నకల్, జూలై 30: డోర్నకల్ పీహెచ్‌సీ సూపర్‌వైజర్ విజయలక్ష్మి (హెచ్ఈ), వెన్నారం సబ్ సెంటర్ ఏఎన్ఎం సరోజ ప్రజలకు అందించిన సేవలు అభినందనీయమని పీహెచ్‌సీ వైద్యురాలు సద్విజ అన్నారు. మంగళవారం వెన్నారం సబ్ సెంటర్‌లో బదిలీపై వెళ్లిన సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఏఎన్ఎం సరోజను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ పృథ్వీ, సీహెచ్‌వో వీరబాబు, ఆశ వర్కర్లు స్వాతి, జ్యోతి, అనిత పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న విజయలక్ష్మి, సరోజను సన్మానిస్తున్న వైద్యసిబ్బంది

కొత్తగూడ: కొత్తపల్లి వాగులోంచి వెళ్తున్న ఆటో

బయ్యారం: సుద్దరేవు-కంబాలపల్లి రహదారిపై చేరిన మశివాగు నీరు

ఏజెన్సీ అతలాకుతలం

గంగారం/ బయ్యారం/ కొత్తగూడ/ గార్ల / గూడూరు జూలై 30: సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు జిల్లాలోని గంగారం, బయ్యారం, కొత్తగూడ, గార్ల, గూడూరు మండలాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు అలుగు పడి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పంట పొలాల్లోకి నీరు చేరడంతో చెరువులను తలపిస్తున్నాయి. ఏజెన్సీ గ్రామాలు జలదిగ్బంధంలోకి వెళ్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. చెక్ డ్యామ్‌లు నిండడంతో రహదారులపై వరద ఉధృతంగా ప్రవహిస్తున్నది. భారీ వర్షాలకు పలు గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇండ్ల కూలిపోవడంతో బాధితులు నిరాశ్రయులయ్యారు.

గూడూరు: దొరవారి తిమ్మాపురంలో కూలిన పెనుక నారాయణ ఇల్లు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ల్యాప్‌టాప్ అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

తొర్రూరు, జూలై 30: సమాజ హితాన్ని కోరుతూ లయన్స్ క్లబ్‌లోని సభ్యులు వారికి తోచిన రీతిలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతారని పూర్వ గవర్నర్లు కే రాజేందర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మీనర్సింహరావు అన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం తొర్రూరు క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. యతిరాజారావు పార్కులో 50 మందికి డయాబెటిక్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి ఆరోగ్య నియమాలు వివరించారు. శ్మశాన వాటికలో మొక్కలు నాటారు. ఫత్తేపురం గ్రామానికి చెందిన పేద ఇంజినీరింగ్ విద్యార్థి పాక సుశాంత్ తల్లికి ల్యాప్‌టాప్, గుర్తూరు మోడల్ స్కూల్‌లో ఏడో తరగతి విద్యార్థి విఘ్నేశ్వర వైద్య ఖర్చుల కోసం సభ్యుల సహకారంతో రూ.15వేలను తండ్రికి అందజేశారు. మున్సిపాలిటీ కార్యాలయంలోని పారిశుధ్య కార్మికులకు 30 చీరలు, వంద గొడుగులు పంపిణీ చేశారు. లయన్స్ రీజియన్-6, జోన్ 2 పరిధిలోని క్లబ్ సభ్యులు కూరగాయల మార్కెట్ వద్ద 500 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో లయన్స్ జిల్లా ప్రతినిధులు రేగూరి వెంకన్న, పీ కిరణ్‌కుమార్, దామెర సరేశ్, వీ శారద, తమ్మెర విశ్వేశ్వరరావు, ప్రతాపని వెంకటేశ్వర్లు, తంగళ్లపల్లి వెంకటేశ్వర్లు, జోన్ చైర్మన్ శ్రీదేవి, క్లబ్ ప్రధాన కార్యదర్శి రమేశ్, కోశాధికారి శంకర్, యాదగిరిరెడ్డి, ప్రభాకర్, కృష్ణమూర్తి, రవీందర్ రెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.

గంజాయి రవాణా కేసులో ఇద్దరికి 20 ఏళ్ల జైలు

డోర్నకల్/ మహబూబాబాద్ రూరల్, జూలై 30: గంజాయి రవాణా కేసులో ఇద్దరికి 20 ఏళ్ల జైలు, ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున జరిమానా విధిస్తూ మహబూబాబాద్ జిల్లా జడ్జి పీ చంద్రశేకరప్రసాద్ తీర్పు ఇచ్చినట్లు డోర్నకల్ సీఐ ఉపేందర్‌రావు మంగళవారం తెలిపారు. డోర్నకల్‌లోని ఎస్సీ బీసీ కాలనీ వద్ద 31.10.2021లో ఎస్సై భద్రూనాయక్, సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా లింగాల రోడ్డు నుంచి వస్తున్న ట్రాక్టర్‌ను తనిఖీ చేస్తున్న క్రమంలో డ్రైవర్, పక్కన కూర్చున్న వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను తనిఖీ చేయగా వెనుక భాగంలో 150 గంజాయి ప్యాకెట్స్ (300కిలోలు, విలువ రూ.30లక్షలు)ను స్వాధీనం చేసుకొని బానోత్ కిరణ్ (తండా ధర్మారం), బాదావత్ సూర్య (భద్రాద్రి కొత్తగూడెం)పై ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. వారిని, సాక్ష్యులను కోర్టులో హాజరుపర్చగా జిల్లా జడ్జి చంద్రశేకరప్రసాద్ వారికి 20 ఏళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్‌ను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

మహబూబాబాద్ రూరల్, జూలై 30: మండలంలోని ఈదులపూసపల్లికి చెందిన వార్డు కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి సోదరుడు వెన్నం సత్యనారాయణరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ వెంకన్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

'ఓపెన్' డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు

మహబూబాబాద్ రూరల్, జూలై 30: బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2024-25 విద్యా సంవత్సరంలో డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ మల్లేశం ప్రకటనలో తెలిపారు బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ఖాళీలు ఉన్నాయన్నారు. ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ట్యూషన్ ఫీజ్ చెల్లించాలన్నారు. వివరాల కోసం 73829 29705 ఫోన్ నంబర్లో సంప్రదించాలన్నారు.

కుట్రలను గిరిజనులు తిప్పికొట్టాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 30: కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీ డిక్లరేషన్‌ను తక్షణం అమలు చేసేవిధంగా గిరిజనులు ఉద్యమించాలని లంబాడా హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులకు అన్యాయం చేయాలనే కొందరి కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిందని, రాష్ట్రంలోని ఐటీడీఏ కేంద్రాల ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ దవాఖానలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 30: కాంగ్రెస్ పార్టీ వెంటనే బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పైండ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేవలం అధికారంలోకి రావడానికే బీసీ డిక్లరేషన్‌ను తీసుకొచ్చి ప్రజలను మభ్యపెట్టిందన్నారు. వెంటనే బీసీ సబ్‌ప్లాన్ అమలు చేయాలని, గొల్లకురుమలకు రెండో విడుత గొర్రెలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

పొలంలో పనిచేస్తూ మహిళ మృతి

సునీత (ఫైల్)

ఇనుగుర్తి, జూలై 30: పొలంలో పని చేస్తూ మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని చిన్నముప్పారంలో మంగళవారం సాయం త్రం జరిగింది. భర్త వెంకన్న కథనం ప్రకారం.. తన భార్య కొత్తపెల్లి సునీత(35)రోజు వలే మధ్యాహ్నం భోజనం తీసుకొచ్చి పొలం పనులు చేస్తూ కొంత సేపటికి అనుమానాస్పదంగా పడిపోయిందన్నారు. వెళ్లి చూడగా మృతి చెంది ఉన్నదని పేర్కొన్నాడు. సునీతకు గతంలో మూర్ఛ ఉన్నదని భర్త వెంకన్న తెలిపాడు. మృతురాలికి కుమారుడు మణికుమార్(13), కూతురు మనీషా(09) ఉన్నారు.

డప్పు బాబుకు జాతీయస్థాయి పురస్కారం

అవార్డు అందుకుంటున్న డప్పు బాబు

నెల్లికుదురు, జూలై 30: మండలంలోని శ్రీరామగిరికి చెందిన ప్రముఖ డప్పు కళాకారుడు పెరుమాండ్ల బాబు (డప్పు బాబు) జాతీయస్థాయి గౌతమి నంది మయూర పురస్కారం -2024 బంగారు నంది అవార్డు అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ త్యాగరాయ గానసభలో గౌతమేశ్వర గోసంరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన నంది పురస్కార సభలో విశ్వవిఖ్యాత ఎస్వీఆర్ వెంకటేశ్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. బాబు ప్రస్తుతం మేడ్చల్ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి సంస్థలో పని చేస్తున్నాడు. అవార్డు రావడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

యువకుడిపై వీధి కుక్కల దాడి

మహబూబాబాద్ రూరల్, జూలై 30: యువకుడిపై వీధికుక్కలు దాడి చేసిన ఘటన పట్టణంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. 18వ వార్డు పరిధిలోని శికార్‌గడ్డ కాలనీకి చెందిన కొమ్ము కిరణ్-విజయ కుమారుడు సిద్ధు మంగళవారం మధ్యాహ్నం అదే కాలనీలో నివాసముటున్న అమ్మమ్మ ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో వీధిలోని కుక్క ఒక్కసారిగా వచ్చి కరిచి గాయపర్చింది. సానికులు గమనించి వెంటనే 108 వాహనంలో ఏరియా దవాఖానకు తరలించినట్లు తెలిపారు. గతంలో సైతం పట్టణంలో ఇలాంటి సంఘటనలు జరిగాయని, మున్సిపల్ అధికారులు వీధికుక్కల సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

ఫత్తేపురం శివారులో క్షుద్ర పూజల కలకలం

తొర్రూరు, జూలై 30: మండల పరిధి ఫత్తేపురం శివారులోని జామాయిల్ తోటలో క్షుద్రపూజలు జరిగిన ఆనవాళ్లు కనిపించాయి. తోటలోకి వెళ్లిన పలువురు యువకులు అక్కడి దృశ్యాలను చిత్రీకరించి వా ట్సాప్ గ్రూపుల్లో వైరల్ చేశారు. అసలు ఆ తోటలో ఎందుకోసం పూజలు జరిగాయి, ఏం జరిగిందో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ పూజలో ఓ మహిళా దుస్తులు, మట్టెలు, కమ్మలు, పుస్తెలు, నిమ్మకాయలు, రెండు చాక్‌లు ఉన్నట్లు గుర్తించారు. జంతువును సైతం బలి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. బాలమైసమ్మ ఆయలం సమీపంలో ఇది జరగడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయంపై తొర్రూరు ఎస్సై జగదీశ్‌ను వివరణ కోరగా.. ఇలాంటి ఘటనలను చూసి ప్రజలు భయపడొద్దని, మూఢనమ్మకాలతో కొందరు ఇలా చేస్తున్నారన్నారు. ఎవరైనా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కేసముద్రం: తాళం వేసి ఉన్న ఎమ్మార్సీ భవనం

అసెంబ్లీ ముట్టడికి ఉద్యోగులు

తెరుచుకోని ఎమ్మార్సీ భవనాలు

కేసముద్రం/గూడూరు, జూలై 30 : తమను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్లారు. ఫలితంగా కేసముద్రం, గూడూరులోని ఎమ్మార్సీ భవనాలు తెరుచుకోలేదు. సర్వ శిక్షా అభియాన్ పథకంలో భాగంగా విద్యాశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సీఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, మెసేంజర్లు తదితరులు తమను క్రమబద్ధీకరించాలని, అప్పటి వరకు పనికి తగిన వేతనం ఇవ్వాలనే డిమాండ్‌తో హైదరాబాద్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్‌లో నిర్వహించిన సభలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి విస్మరించారని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్నా క్రమబద్ధీకరించకపోవడం బాధాకరమన్నారు. ముట్టడికి తరలివెళ్లిన వారిలో ఖాధర్, భిక్షపతి, మురళి, స్వాతి, సరిత, సుల్తానా, పద్మ, నాగమణి, ఉపేందర్, వెంకటరమణ ఉన్నారు.

తొర్రూరు ఎంపీడీవోగా వేణుమాధవ్

తొర్రూరు, జూలై 30: తొర్రూరు ఎంపీడీవోగా బీ వేణుమాధవ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పెద్దవంగర మండల రెగ్యులర్ ఎంపీడీవోగా పని చేస్తున్న ఈయనకు తొర్రూరు మండల అడిషనల్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వడంతో బాధ్యతలు స్వీకరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, No. 16121735P, Rank: Nk, Name: **AAKARAPU SHYAM,** Unit: 21 Engr Regt, S/o **AAKARAPU SATHYANARAYANA,** Residing at H.No. 3-97, Vill & PO: Ashoknagar, Taluk: Khanapur, Dist: Warangal, State: Telangana, PIN-506132 today camp at Leh Ladak, have changed my son name from **AAKARAPU SHREYANASH** to **AAKARAPU SHREYANSH** and will remain "so" in all further records.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

బయ్యారం, జూలై 30: మండలంలోని కొత్త కంబాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లే రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ ఇచ్చారు. ప్రధాన రహదారి నుంచి పాఠశాలకు (200 మీటర్లు) వెళ్లేందుకు రహదారి సరిగా లేక బురద బయంగా మారడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందిపై ఈనెల 25న 'రహదారి ఇలా.. వెళ్లేదెలా.. బురద దాటి బడికి..' శీర్షికన నమస్తే తెలంగాణ దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీనిపై ఇటీవల గ్రామంలో పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు సైతం వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే రహదారి నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అందుకు సంబంధించి వివరలు, కొలతలు సేకరించి తీసుకురావాలని స్థానిక నాయకులకు సూచించారు.

బదిలీ అటవీశాఖ అధికారులకు సన్మానం

గంగారం, జూలై 30: గంగారం అటవీశాఖ రేంజ్ కార్యాలయంలో విధులు నిర్వస్తిస్తున్న రేంజర్ చలపతి, సెక్షన్, బీట్ ఆఫీసర్లు మొత్తం 11 మంది అధికారులు బదిలీపై వెళ్లగా మంగళవారం మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో వారికి అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎఫ్‌డీవో చంద్రశేకర్ హాజరై మాట్లాడారు. ఉద్యోగులకు బదిలీలు సహజమని, ఎక్కడైనా సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం రేంజర్ చలపతిని సిబ్బంది శాలువాతో సన్మానించారు. సెక్షన్, బీట్ ఆఫీసర్లను సన్మానించారు. కార్యక్రమంలో గూడూరు రేంజర్ సురేశ్, స్ట్రాకింగ్ ఫోర్స్ రేంజర్ రామ్మూర్తి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రేంజర్ చలపతిని సన్మానిస్తున్న అటవీశాఖ సిబ్బంది

డీఈవోపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్టీయూ బాధ్యులు

మహబూబాబాద్ రూరల్, జూలై 30: జిల్లా విద్యాశాఖ అధికారి రామారావుపై చర్యలు తీసుకోవాలని వీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీఈవో తన అసంబద్ధ నిర్ణయాల వల్ల విద్యాశాఖ కుంటుపడుతోందన్నారు. ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల విషయంలో అనేక అవకతవకలకు పాల్పడి అనేక మంది ఉపాధ్యాయులు, పాఠశాలలకు ఇబ్బందులు కలిగించారన్నారు. ఇటీవల సర్కులర్‌ను పాటించకుండా డీసీఈబీ (డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామ్ బోర్డ్)కు సెక్రటరీ, అసిస్టెంట్ సెక్రటరీలను సబ్జెక్ట్‌